క్లుప్తంగా

హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023–24 విద్య సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల పరీక్షకు ఈనెల 23న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి కె.ప్రత్యూష శుక్రవారం తెలిపారు. హాల్ టికెట్లను టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

బాలరత్న అవార్డుకు ఎంపిక



కురవి: మండల కేంద్రానికి చెందిన ముంజాల అర్చన తెలంగాణ బాలరత్న అవార్డుకు ఎంపికైనట్లు అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ గణగాళ్ల విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్చన నాట్యరంగంలో, భరత నాట్యం, జానపద కళా నృత్యాలలో ప్రతిభ కనపరుస్తూ అవార్డులను అందుకుంటుంది.

డివిజన్ అధ్యక్షుడిగా నవీన్



తొర్రూరు రూరల్: మాల మహానాడు సంఘం డివిజన్ అధ్యక్షుడిగా మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన గొడిశాల నవీన్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ శుక్రవారం తెలిపారు.

పండుగ సామగ్రి అందజేత



మహబూబాబాద్: అన్నిమతాల సారాంశం ఒక్కటేనని బీఆర్ఎస్ యూత్ అర్బన్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వార్డులో వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలత, యాళ్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం ఇతరత్రాతోపాటు పండుగ సామగ్రిని కుమార్తె అన్యరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎల్లయ్య, నగేష్, అశోక్, ఉపేందర్, జహీరా, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకలు



దంతాలపల్లి: మండలం దాట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రంజాన్ వేడుకలు నిర్వహించారు. ముస్లిం విద్యార్థులకు పాయసం తినిపించి రంజాన్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సంజయ్‌కుమార్, ఉపాధ్యాయులు షహన్‌జీబేగం, స్వప్న, రమేష్, మంజూశ్రీ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనగణన చేపట్టాలి



నెహ్రూసెంటర్: దేశవ్యాప్తంగా బీసీ జనగణన చేపట్టాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దేశగాని కృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో యువజన సంఘం టీబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్‌బాబు అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పులి శోభన్‌గౌడ్‌ను ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు. సమావేశంలో సంఘం దోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అనంత ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

క్రికెట్ బ్యాట్ల వితరణ

గార్ల: సేవాలాల్ సేనా జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో యువతకు క్రికెట్ బ్యాట్లను సంఘం మండల నాయకులు గూగులోత్ సాయికుమార్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో నవీన్, నాగరాజు, కోటేష్, సాయి, సతీష్, రాము, అజయ్ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

తొర్రూరు: కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలు అభివృద్ధి చెందారని పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నాయకులు సంతోష్, రవినాయక్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండల కేంద్రంలోని మసీదులో శుక్రవారం ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి ప్రణాళికలు..

- 39 గ్రామ పంచాయతీల్లో 3.90లక్షల మొక్కల పెంపకం
- ప్రతీ నర్సరీలో 10వేలకు పైగా మొక్కలు



మట్టెవాడ నర్సరీని సందర్శించిన ఎంపీడీఓ రోజారాణి

గూడూరు: తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలంలోని 39 గ్రామ పంచాయతీలలోని వన నర్సరీలలో మొక్కలు పెంచుతున్నారు. తొమ్మిదో విడతలో విరివిగా మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జూన్ మొదటి వారం నాటికి మండలంలో మొక్కలు నాటేందుకు వన నర్సరీలలో మొక్కలను పెంచుతూ ఉపాధి హామీ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలో సుమారు 10వేలకు పైగా మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందులో పలు రకాల పండ్ల మొక్కలు, ఉసిరి, జామ, బొప్పాయి, తులసీ, దానిమ్మ, సీతాఫలం, కానుగ, మునగ, పచ్చగన్నేరు, ఎర్రగన్నేరు మొక్కలను పెంచుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల నుంచి మొక్కలను కాపాడేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

జూన్ నాటికి మొక్కలు సిద్ధం

ఉపాధి హామీ పథకం కింద మండలంలోని 39 జీపీల్లో 3.90లక్షల మొక్కలు పెంచుతున్నాం. జూన్ మొదటి వారానికి హరితహారంలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉంటాయి. ఎండ తీవ్రత వల్ల మొక్కలు ఎండపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. అన్నిరకాలుగా ఉపయోగపడే మొక్కలు పెంచుతున్నాం.

– రోజారాణి, ఎంపీడీఓ

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మహబూబాబాద్: ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్: రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కొనియాడారు. మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా కాంటాలు ఆలస్యం కాకుండా ట్యాబ్‌లలో నమోదు ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు మార్నేని వెంకన్న, హరిసింగ్‌నాయక్, రవి ఉపేంద్రమ్మ, వెంకట్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

9, 10 వార్డుల్లో పర్యటన..

మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. శనిగపురంలో బోడ తండాలో తండావాసులు సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీశారు. రోడ్లు కాల్వలు ఇతరత్రా సమస్యలు ఉన్నాయని కేవలం ఓట్ల సమయంలోనే వస్తున్నారని ఎమ్మెల్యేతో వాగ్వివాదం చేశారు. ఆ తర్వాత రోడ్లు కాల్వల సమస్యతోపాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. 30వ వార్డు పర్యటనలో భాగంగా తనను పిలువలేదని ఆ వార్డు కౌన్సిలర్ విజయమ్మ ఎమ్మెల్యేతో అన్నారు.

తొర్రూరు రూరల్: మండలంలోని నాంచారీమదూరు గ్రామంలో ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ప్రారంభించారు. సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి, ఎంపీటీసీ కుంభం సుకన్యరెడ్డి, సీఈఓ మురళి, ఉపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలోని చిట్యాల, బావోజీ తండాల్లో కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ ఈదురు రాజేశ్వరీ, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు రమేష్‌బాబు, సర్పంచులు రావుల శ్రీనివాస్‌రెడ్డి, బానోతు జమున, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాకనాటి పద్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, సీఈఓ మురళి పాల్గొన్నారు.

దారి ఆక్రమించారంటూ ధర్నా



రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులు

దోర్నకల్: బందం చెరువు నుంచి వ్యవసాయ భూములకు వెళ్లే దారిని ఆక్రమించారని, వరద ప్రవాహం వెళ్లే కాల్వను పూడ్చారంటూ సమ్మర్ స్టోరేజీ సమీపంలో శుక్రవారం రైతులు రోడ్డుపై బైటాయించి ధర్నా చేశారు. రోడ్డుకు చెరువుకు మధ్య భూమిని చదును చేసేందుకు మట్టితో వస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుని ధర్నా నిర్వహించారు. రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలు అరికట్టాలని రైతులు డిమాండ్ చేశారు. ఎస్సైలు రవికుమార్, శ్యాంసుందర్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ స్వాతిబిందు వారితో మాట్లాడుతూ సిబ్బంది సంబంధిత భూముల్లో సర్వే నిర్వహించి నివేదిక అందించారని తెలిపారు. కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించామని ఇరిగేషన్ అధికారులతో కలిసి పూర్తిస్థాయిలో విచారణ జరపనున్నట్లు తెలిపారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి



కేసముద్రం: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేసముద్రం: మహబూబాబాద్‌లో ఈనెల 26న జరగనున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపుడి అరుణ్‌కుమార్, మండల అధ్యక్షుడు బిర్రు యుగేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ సమావేశ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోనగిరి శ్రీధర్, కీర్తిసారయ్య, సింగారపు సునీల్, పూల్‌సింగ్, రాజా, చంటి, క్రిష్ణ, రవి పాల్గొన్నారు.

బయ్యారం: ఈనెల 26న జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశంను జయప్రదం చేయాలని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బయ్యారంలో సమావేశ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నాగేష్, భావ్‌సింగ్, రాములు, వీరస్వామి, సత్యం, రవి, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: దివ్యాంగుల పెన్షన్ పెంపు కోసం చలో మహబూబాబాద్ రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, లాలయ్య, వెంకటయ్య, ఎల్లమ్మ, యాకన్న, తదితరుల పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల దీక్ష



గంగారం: చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తంచేస్తున్న వీఓఏలు



గూడూరు: దీక్షకు మద్దతు తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు హుస్సేన్‌నాయక్



నెల్లికుదురు: సంఘీభావం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ మల్లయ్య

వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెకు పలు పార్టీ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న వీఓఏలను ప్రభుత్వం గుర్తించి వారికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలని కోరారు.

– గూడూరు/నెహ్రూసెంటర్/గంగారం/బయ్యారం/నెల్లికుదురు/దంతాలపల్లి

26న 'పూలే, అంబేడ్కర్ జనజాతర'

నెహ్రూసెంటర్: ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జనజాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. సమావేశంలో లక్ష్మణ్, గౌని వెంకన్న, యమగాని వెంకన్న, మల్లయ్య, రామకృష్ణ, విక్రంగౌడ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ దీక్షకు వేలాదిగా తరలిరావాలి



గార్ల: ఖమ్మంలో ఈనెల 24న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరుద్యోగ నిరసన దీక్షకు నిరుద్యోగులు వేలాదిగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, శంషాద్‌బేగం, జవహర్‌లాల్, సుందర్, పల్లా నర్సయ్య, రమేష్, భావ్‌సింగ్, బీమానాయక్, హరి, విఠల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోళ్లపై అవగాహన

కురవి: వరిధాన్యం కొనుగోలు కార్యక్రమంపై శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇమ్మానీయేల్, పీఏసీఎస్ సీఈఓలు, ఐకేపీ ఏపీఎం కిరణ్‌కుమార్, ఐకేపీ సీసీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏఈఓలు రమేష్, దేవా, రాజేశ్వరీ, లయ, శిరీష పాల్గొన్నారు.

మెరుగైన చూపు కోసమే 'కంటివెలుగు'

మరిపెడ రూరల్: పేద ప్రజలకు మెరుగైన కంటి చూపు కోసమే కంటి వెలుగు పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మండలంలోని ఎల్లంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యాధికారి గుగులోతు రవి ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ శారద, కుడితి మహేందర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కురవి: కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్ అన్నారు. శుక్రవారం మండ



మరిపెడ రూరల్: కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నవీన్

లంలోని నేరడ శివారు కాకులబోడు తండా జీపీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ కౌసల్య, ఉప సర్పంచ్ వీరేందర్, నాయకులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై సమీక్ష

దోర్నకల్: రెండో విడత గొర్రెల పంపిణీపై శుక్రవారం స్థానిక అశోక్‌భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకందారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పశువైద్యాధికారి డాక్టర్ సురేష్‌కుమార్ రెండో విడత లబ్ధిదారుల పేర్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి 720 యూనిట్లు మంజూరు కాగా వీటిలో మున్సిపాలిటీకి 179 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో యూనిట్‌కు రూ.1,75,000 కేటాయించగా లబ్ధిదారుడు రూ.43,750 చెల్లించాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారుల్లో చనిపోయినవారు, ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను తొలగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పశువైద్యులు డాక్టర్ రాచమల్ల శ్రవన్‌కుమార్, డాక్టర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2కోట్ల నిధులు కేటాయించాలి



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్: మంత్రి కేటీఆర్ రాజకీయాలకు అతీతంగా మానుకోట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల అభివృద్ధికి రూ.2కోట్లు కేటాయిస్తూ జీఓను విడుదల చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన నిధులు విడుదల కాలేదని, సీఎం కేసీఆర్ కేటాయించిన రూ.50కోట్లలో రెండు కోట్లు అభివృద్ధికి కేటాయించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం కమిషనర్ టి.ప్రసన్నరాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అజయ్‌సారథి రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వార్డుకు కనిష్టంగా యాభై లక్షలు ఆ వార్డు అవసరాలను బట్టి కోటి రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కమిషనర్ ప్రసన్నరాణి మాట్లాడుతూ.. ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 36 వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, సాంబలక్ష్మి, శ్రావణ్, వెలుగు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



గార్ల: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

గార్ల: హమాలీ కార్మికులందరికీ భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామి పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు రేఖం శ్రీను, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, మల్లయ్య, సర్వర్ పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్: హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయం చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, నాగన్న, శ్రీను, మల్లయ్య, రాజమౌళి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సకాలంలో తీసుకురావాలి

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఉదయం 7:30 గంటలలోపు రైతులు తమ వ్యవసాయోత్పత్తులను తీసుకురావాలని స్పెషల్‌గ్రేడ్ సెక్రటరీ అమరలింగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి పనులకు రావాలి

కురవి: మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని కూలీలు పని కోసం సంప్రదించి పనులకు రావాలని ఎంపీడీఓ సరస్వతీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరామర్శ..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకి చెందిన వేమిశెట్టి యకాంబ్రం సతీమణి అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ నాయకులు భూక్య మురళీనాయక్, ఏఐసీసీ సభ్యురాలు ఉమ, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

మాస్కుల పంపిణీ

కేసముద్రం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు ఆంగోతు హరీశ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురికి ఉచితంగా మాస్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ధరిత్రి దినోత్సవం

కేసముద్రం: ఈనెల 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని నర్సింహులగుడెం జీపీ ప్రాథమిక పాఠశాలలో భూమిని కాపాడుకోవడంపై విద్యార్థులు వివిధ వేషధారణలో ప్లకార్డులను పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కొడిపాక రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స కిట్ల పంపిణీ

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని లాలుతండా జీపీ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు శుక్రవారం ఏఎన్ఎం పొన్నం కవిత ప్రథమ చికిత్స కిట్లను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఫీల్డ్‌అసిస్టెంట్ లక్ష్మయ్య, ఆశకార్యకర్త అరుణ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి నియామకంపై హర్షం

గూడూరు: కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్‌గా రేవంత్‌రెడ్డి నియామకంపై మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మేడేను విజయవంతం చేయండి

కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మేడేను విజయవంతం చేయాలంటూ ఏఐసీటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మికుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, బానోత్ కిషన్, సామవెంకన్న, వేల్పుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు

మరిపెడ రూరల్: మండలంలోని గాలివారిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏడో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం భర్తపురం మురళీధర్, ఉపాధ్యాయులు వెంకన్న, షేక్ పైజుద్దీన్, బాలు, లింగాల మహేష్‌గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కొత్తగూడ: మండలకేంద్రంలో చలివేంద్రాన్ని సర్పంచ్ రణధీర్ శుక్రవారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ నరేష్, కార్యదర్శి పాల్గొన్నారు.

నివాళి

నెహ్రూసెంటర్: కౌన్సిలర్ బానోత్ రవినాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ భీమానాయక్, నాయకులు వినోద్‌నాయక్, విష్ణు పాల్గొన్నారు.

తండాలో బోరు ఏర్పాటు

చిన్నగూడూరు: వేసవిలో తాగునీటిని ఎద్దడిని నివారించేందుకు మండలంలోని మేఘ్యాతండా గ్రామ పంచాయతీలోని చిన్నతేజ తండాలో ఎంపీపీ వల్లూరి పద్మ నూతనంగా బోరు ఏర్పాటు చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు వల్లూరి వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఉపసర్పంచ్ జ్యోతి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులు

మహబూబాబాద్ అర్బన్/కురవి: ఈనెల 29, 30న మానుకోట జిల్లా కేంద్రంలో జరగనున్న ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాష్, నాయకులు సింహాద్రీ, ప్రవీణ్, జ్యోతిబసు, వీరేందర్ పాల్గొన్నారు.

'సస్పెన్షన్ చేసే అధికారం ఎవరికి లేదు'

మహబూబాబాద్ అర్బన్: బీజేపీ నుంచి తనను సస్పెన్షన్ చేసే అధికారం జిల్లాలో ఎవరికి లేదని పార్టీ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పార్టీ నుంచి సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించడం విచారకరం అన్నారు. కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

దంతాలపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. జేపీఎస్‌లను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలన్నారు. కార్యదర్శుల మండల అధ్యక్షుడు మధు, రమేష్, విజమ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

'వీఓఏల సమ్మెపై అసత్య ప్రచారం సరికాదు'



నెహ్రూసెంటర్: సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ వీఓఏలు చేపట్టిన న్యాయమైన నిరవధిక సమ్మెపై టీఆర్ఎస్‌కేవీ అనుబంధ వీఓఏల సంఘం నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సమ్మెలు, పోరాటాల ద్వారానే తెలంగాణ సాధించుకున్న విషయాన్ని మరిచిపోయి నేడు సమ్మెపై చులకనగా మాట్లాడడం, హేళన చేయడం అవివేకమన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, వీఓఏల సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక, మండల అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, సుధాకర్, శోభారాణి, లలిత, పవన్,కుమారి, శ్రీను, అశోక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



మరిపెడ రూరల్: పౌష్టికాహారంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. మరిపెడ మండలం తండధర్మారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ప్రి స్కూల్ మేళా' శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా పిల్లలకు ఎంపీపీ గుగులోతు అరుణ, జెడ్పీటీసీ తేజావత్ శారదతో కలిసి సీడీపీఓ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు లక్ష్మి, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు భగవతి, సుశీల, రోజా, చిన్నారులు పాల్గొన్నారు.